"స్విమ్స్" కాలేజీలో సీటు దక్కడం అదృష్టం

- అవగాహనా సదస్సులో టీటీడీ చైర్మన్ భూమన

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: టీటీడీకి చెందిన "స్విమ్స్" ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాలలో వైద్యవిద్య అభ్యసించే కోర్సుల్లో ప్రవేశాలకు సీట్లు దొరకడం విద్యార్థులు చేసుకున్న అదృష్టం అని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. స్విమ్స్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ అడ్మిషన్ (2023-24) పొందిన విద్యార్థినిలకు బోధనా పద్ధతులపై శుక్రవారం ఉదయం స్విమ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. శ్రీవేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు, కరుణ, కటాక్షం మీకు.. మీ తల్లి దండ్రులకు ఎల్లవేళలా ఉంటుందని ఆశీర్వాదం అందించారు. పద్మావతి మెడికల్ కళాశాలలో మీకు సీటు దక్కడం మీ అదృష్టంగా భావించి మెరుగైన వైద్య వృత్తికి అంకితం కావాలన్నారు. మీ భవిష్యత్ కు మంచి బాటలు వేసే కాలం మీ ముందు ఉందని అందుకు అనుగుణంగా క్రమశిక్షణతో చదువుకుని అభివృద్ధి చెందాలని కోరారు. సమాజ సేవ, వ్యక్తిగత జీవనంలో మార్పు ఈ రెండు కలపోసిన జీవితమే ఈ వైద్య చదువు అని చెప్పారు. మీ చదువును సమాజంలో మంచి కోసం, పేదల కోసం ఉపయోగించాలని కోరారు. ధనార్జనే ప్రామాణికంగా కాకుండా సమాజ సేవకు ఉపయోగించాలని తెలిపారు. దేశంలో 140 కోట్ల మంది జనాభా ఉంటే అందులో 80 కోట్ల మంది ప్రజలు దిగువ, మధ్య స్థాయికి చెందినవారే జీవిస్తూ ఉన్నారని తెలిపారు. ఈ కారణంగా ఇంకా 40శాతం మంది మాత్రలు కొనలేని పరిస్థితి లో ఉన్నారని గ్రహించాలని వైద్య విద్యార్థులకు అవగాహన కల్పించారు. నిరంతరం ఆరోగ్య సమస్యలు వస్తుంటాయని అందుచేత వృత్తిని వ్యాపారంగా కాకుండా, భగవంతుని సేవగా భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ మెడికల్ కాలేజీ వైస్ ఛాన్సలర్ హోదాలో టీటీడీ జే ఈఓ సదా భార్గవి, డైరెక్టర్ డాక్టర్ ఆర్.వి.కుమార్, స్విమ్స్ ఆర్ఎంఓ డాక్టర్ వెంకట కోటిరెడ్డి, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోబాకు భూపాల్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.రామ్, డాక్టర్ అల్లాడి మోహన్, కార్డియోలజీ హెచ్ఓడీ డాక్టర్ రాజశేఖర్, అమర్ యాదవ్, సుబ్రమణ్యం రెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్డియాలజీ -ఐసియు యూనిట్ ఆధునీకరణ-సెమినార్

హాల్‌ను ప్రారంభించిన స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డాక్టర్. ఆర్.వి. కుమార్

విశాలాంధ్ర - తిరుపతి : స్విమ్స్ హాస్పిటల్ కార్డియాలజీ ఐసియు మరియు సెమినార్ హాల్‌ను శుక్రవారం ఉదయం 10 గంటలకు డైరెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ టిటిడి ఈఓ. ఏవి.ధర్మారెడ్డి కార్డియాలజీ విభాగాన్ని సందర్శించి కార్డియాలజీ విభాగాన్ని ఆధునీకరించలని ఆదేశాలు జారి చేశారు. అందుకు అనుగుణంగా టిటిడి వారు కార్డియాలజీ ఐసీయూ విభాగాన్ని 22 లక్షలు వ్యయంతో ఆధునీకరించారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్. అల్లాడి మోహన్, కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్. రాజశేఖర్, మెడికల్ సూపరింటండెంట్ డాక్టర్.రామ్, బయో ప్రత్యేక అధికారి డాక్టర్. జయచంద్ర రెడ్డి ఆర్‌యంఓ డాక్టర్. కోటిరెడ్డి, డాక్టర్. వనజాక్షిమ్మ, కార్డియాలజీ వైద్యులు, నర్సింగ్ సూపరింటెండెంట్ (డి.డి) ప్రభావతి వైద్యులు, సిబ్బంది, టిటిడి సిబ్బంది పాల్గొన్నారు.

కార్పొరేట్ పాఠశాలల దోపిడిని అరికట్టాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణ ప్రాంతంలోని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పుత్తూరు డివిజన్ సమితి సమావేశం పట్టణ ఉపాధ్యక్షులు బాబి ఆధ్వర్యంలోనిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలో ఏడవ తరగతి వరకు పర్మిషన్ తీసుకొని పదో తరగతి వరకు తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వాన్ని మోసం చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. ఉన్నత విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. రేపు విద్యార్థులకు బదిలీ సర్టిఫికెట్ ఇవ్వాల్సిన సమయంలో తిరుపతి బ్రాంచ్ నెల్లూరు బ్రాంచ్ నుంచి సర్టిఫికెట్స్ మంజూరు చేసే ప్రమాదం ఉంది. సోమవారం డీఈఓను, కలెక్టర్‌ను కలిసి స్పందనలో అర్జీ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో డి సాయి కుమార్, విజయ్, సంజయ్, మస్తాన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల సేవలో కలవగుంట భరత్ రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం పూడి దళితవాడలో నిర్వహిస్తున్న సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయస్వామి చిత్రపీఠ ప్రతిష్ట కార్యక్రమంలో గురువారం రాత్రి ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, పూడి గ్రామ ప్రజలు కలవగుంట భరత్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా కలవగుంట భరత్ రెడ్డికి దుశ్శాలువతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాగా కలవగుంట భరత్ రెడ్డి ఆలయానికి రూ.10వేలు విలువ చేసే బీరువాను అందజేశారు. పూడి యువతకు క్యారం బోర్డ్, ఆట వస్తువులు అందించారు. ఇందుకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు కలవగుంట భరత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేశారు. సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయస్వామి చిత్రపీఠ ప్రతిష్ట కార్యక్రమం ఈ నెల 29వ తేదీ నుంచి జరుగుతోంది. చివరిగా గ్రామోత్సవం చేశారు. గ్రామ వీధుల్లో ఊరేగుతున్న స్వామి అమ్మవార్లను భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ తిరుపతి జిల్లా కార్యదర్శి కత్తి రవి, కార్తీక్ చౌదరి, వెంకట్, బాలు, అశోక్, ధనంజయులు, మనోహర్, మురళి ముని శేఖర్, ధనుష్, వెంకటేష్ , చందు, నరేష్, మునిరాజా, హేమంత్, నాని, మోహన్, నితీష్, రాఘవ, సుభాష్, చంద్రయ్య, మురళి, రవి, సుమంత్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుజు డి మాక్స్ ఎస్ క్యాబ్ జెడ్ మార్కెట్లోకి విడుదల

విశాలాంధ్ర-తిరుపతి : ఇసుజు మోటార్స్ ఇండియా తమ పూర్తి సరికొత్త డి మాక్స్ ఎస్ క్యాబ్ జెడ్ వేరియంట్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది.స్థానిక ఇసుజు మోటార్స్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆ సంస్థ ఇండియా డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ టోరు కిషిమోటో మాట్లాడుతూఇది వాణిజ్య వాహన విభాగంలో 'స్మార్టెస్ట్'గా కనిపించే క్రూ-క్యాబ్ పికప్, సాధారణతకు మించిన వాహనం అని పేర్కొన్నారు. ఇదిస్మార్ట్ లుక్స్, కఠినమైన, మన్నికైన వర్క్‌హార్స్ సామర్థ్యం, భద్రత, ప్రయాణీకుల వాహనపు తరహా సౌకర్యం వంటి కలయికతో భారతదేశంలో పికప్ సంస్కృతి స్ఫూర్తిని కలిగి ఉంది. టాప్-ఎండ్ వేరియంట్ జోడింపుతో పాటు,ఈగిల్ ఇన్‌స్పైర్డ్ క్రోమ్ గ్రిల్,బై-ఎల్ఇడి ప్రొజెక్టర్ హెడ్‌ల్యాంప్‌లు,ఎల్ఇడి డిఆర్ఎల్ లు, ఫ్రంట్ ఫాగ్ ల్యాంప్స్‌స్పోర్టి రూఫ్ రైల్స్,గన్ మెటల్ షార్క్ ఫిన్ యాంటెన్నా,కొత్త డిజైన్ 6-స్పోక్ వీల్ కవర్లు,ఇంటిగ్రేటెడ్ టర్న్ ఇండికేటర్‌లతో క్రోమ్ ఓర్ వి మ్లు,క్రోమ్ డోర్ హ్యాండిల్స్ టెయిల్ గేట్ హ్యాండిల్,స్టైలిష్ యాంటీ-స్కిడ్ సైడ్ స్టెప్స్, ఎల్ ఈడిటెయిల్ ల్యాంప్స్ సౌకర్యాలు కల్పించామన్నారు. వినియోగదారులు దీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, డిస్ట్రిబ్యూటర్లు తదితరులు పాల్గొన్నారు.

నారాయణవనంలో యువగళం పాదయాత్ర విజయవంతం

విశాలాంధ్ర-నారాయణవనం : మండల కేంద్రంలోని నారాయణవనం మేజర్ పంచాయతీలో మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా తోనే రాష్ట్ర భవిష్యత్తు ఉందని సత్యవేడు మాజీ ఎమ్మెల్యే హేమలత అన్నారు. చంద్రబాబు తనయుడు యువగళం పాదయాత్ర చేపట్టి నేటితో 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా నారాయణ వనంలో మద్దతుగా సత్యవేడు నియోజకవర్గ ఇంచార్జ్ హెచ్ హెలెన్ హేమలత ఆధ్వర్యంలో పాదయాత్ర శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు జరిగింది. ముందుగా తుంది వినాయక ఆలయంలో పూజలు చేసి తర్వాత పాదయాత్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పి గిరిబాబు, ఎన్ భాస్కరన్, టి షణ్ముగం, కె ఎస్ రవి, రమేష్ పొన్ను స్వామి, కె వాసుదేవన్, కిలారి విజయ్ కుమార్, కంద స్వామి నాయుడు, పి బాబు సుబ్రహ్మణ్యం ఎన్ ఎన్ కందసామి, మొదటి ప్రేమ్ కుమార్ దానవేలు గుర్రప్ప కుమార్ ద్వారవీల్ రెడ్డి నరేష్ బాలసుబ్రమణ్యం పురుషోత్తం నియోజకవర్గ స్థాయి నాయకులు మహిళల అధిక సంఖ్యలో పాల్గొన్నారు

కౌలు రైతులకు రైతు భరోసా సొమ్ము జమ

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలంలో అర్హులైన కౌలు రైతులకు రైతు భరోసా సొమ్ము జమ చేయడం జరిగిందని మండల వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ శ్యాంప్రసాద్ రెడ్డి చెప్పారు.శుక్రవారం సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి తొలి విడత రైతు భరోసా సొమ్ము జమ చేశారు.వర్చువల్లో ద్వారా మండల వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి,కాలమ నాయుడుపేట ఎంపీటీసీ మోహన్ రెడ్డి,గ్రామ సర్పంచ్ జయ,మండల వ్యవసాయ అధికారి మురళి,ఆర్బికే సిబ్బంది స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్యాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో కౌలు రైతులకు రైతు భరోసా పథకంలో తొలి విడతగా 7500 రూపాయలను ముఖ్యమంత్రి వారి వారి ఖాతాలో జమ చేశారన్నారు. మిగిలిన సొమ్ము కూడా రెండో విడత కింద త్వరలోనే జమ చేయడం జరుగుతుందన్నారు. .మండలంలో 37 మంది కౌలు రైతులకు రైతు భరోసా సొమ్మును జమ చేయడం జరిగిందని మండల వ్యవసాయ ఏవో మురళి పేర్కొన్నారు.అర్హులందరికీ రైతు భరోసా సొమ్ము అందాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు.ఇన్పుట్ సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలనిరైతులను కోరారు.

ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో సాంప్రదాయ కుల వృత్తిదారులు, హస్త కళాకారుల వ్యాపారాన్ని మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకానికి శ్రీకారం చుట్టిందని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కే వెంకటరమణ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నందు ఈ పథకం అమలుకు సంబంధించి జిల్లా స్థాయి అమలు కమిటీ అధికారులతో అవగాహన సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించి అమలు తీరుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17న ప్రారంభమయ్యే ఈ పథకంపై పెద్దఎత్తున అవగాహన కల్పించేందుకు గ్రామస్థాయి నుంచి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తొలుత ఈ పథకంపై గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు, స్వయం సహాయక సంఘాలు, బ్యాంకర్లకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవడంతోపాటు లబ్ధిదారులు ఆన్లైన్లో నమోదుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. 18 రకాల వృత్తి, హస్త కళాకారుల్లో లబ్ధిదారులను గుర్తించాల్సి వుందని, లబ్ధిదారుల నమోదు ప్రక్రియపై వాలంటీర్లకు శిక్షణ నివ్వాలని సూచించారు. నైపుణ్య కేంద్రాలను గుర్తించాల్సిందిగా సూచించారు. ఈ పథకం కింద తొలిదశలో అర్హులైన 18ఏళ్లు నిండిన సాంప్రదాయ కుల చేతి వృత్తిదారులను, కళాకారులను గుర్తించాలన్నారు. లబ్ధిదారుల ఆన్లైన్ ఎన్రోల్మెంట్ అనంతరం వెరిఫికేషన్ చేయాలన్నారు. గ్రామాల్లోని సాంప్రదాయ కుల, హస్త కళాకారులకు నైపుణ్యాభివృద్ధికి ఆర్థిక సహాయం అందించడం, మార్కెట్ అనుసంధానం చేయడం, సామాజిక భద్రత అందించడం ఈ పథకం లక్ష్యమని వివరించారు. ఇందుకోసం సాంప్రదాయ వృత్తిదారుల వ్యాపారాలను బలోపేతం చేసేందుకు 2023-2028 వరకు ఐదు సంవ త్సరాల పాటు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయనుందన్నారు. సాంప్రదాయ హస్త, కళా నైపుణ్యాల పెంపునకు ఆర్థిక సహాయం అందించడం కోసం కేంద్రం విశ్వకర్మ యోజన పథకం తీసుకొచ్చిందని, చేతివృత్తులు చేసుకునే వారు, హస్తకళల నిపుణులు రూపొందించే వస్తువుల, సేవల నాణ్యతను మెరుగు పరిచి దేశీయంగా, విదేశీ వ్యాపారులతో స్థానిక ఉత్పత్తిదారులు ముడిపడేటట్టు చేయడమే ఈ పథక ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ పథకం క్రింద పీఎం విశ్వకర్మ యోజన సర్టిఫికెటును, గుర్తింపు కార్డును అందిస్తారన్నారు. మొదటి దశలో ఒక లక్ష రూపాయలు, రెండవ దశలో 2 లక్షల రూపాయల రుణాన్ని 5 శాతం సబ్సిడీ వడ్డీతో అందిస్తారన్నారు. ఈ పథకంలో భాగంగా నైపుణ్య శిక్షణ, పనిముట్లకు సంబంధించి రూ.15 వేలు వరకు ఇన్సెంటివ్ ఇస్తారన్నారు. పీఎం విశ్వకర్మ యోజన పథకం కింద వడ్రంగులు, పడవల తయారీదారులు, ఆయుధ, కవచ తయారీ దారులు, కమ్మరులు, పరికరాల తయారీదారులు, తాళాల తయారీదారులు, బంగారం పని చేసేవారు, కుమ్మరులు, శిల్పులు ప్రతిమలు, రాతి చెక్కడం పని చేసే వారు, రాళ్ళను పగులగొట్టే వృత్తిలో ఉండే వడ్డెరలు, చర్మకారులు, పాదరక్షల తయారీ దారులు, తాపీ పనివారు, గంపలు, చాపలు, చీపురులను తయారు చేసేవారు, కొబ్బరి నారతో తయారు అయ్యే వస్తువులను చేసే వారు సాంప్రదాయిక ఆట బొమ్మల రూపకర్తలు, నాయి బ్రాహ్మణులు, మాలలు అల్లేవారు, రజకులు, దర్జీలు, చేపలను పట్టేందుకు ఉపయోగించే వలలను తయారు చేసే వారికి సహాయం అందనున్నదని అన్నారు. ఈ పథకం కింద నమో దైన కళాకారుల ఉత్పత్తులకు మార్కెటింగ్ మరియు బ్రాండింగ్ మద్దతు ఇవ్వడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ప్రతాప్ రెడ్డి, మెప్మా పిడి రాధమ్మ, డిఆర్డిఏ పిడి జ్యోతి ఎల్డిఎం సుభాష్, ప్రోగ్రాం అధికారి అబ్దుల్లా , జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్యామ్ మోహన్, గ్రామ వార్డు సచివాలయ నోడల్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

వారపు సంతకు తప్పని కష్టాలు

విశాలాంధ్ర-యర్రవారిపాళ్యం : యర్ర వారి పాళ్లెం మండలం లోని నెరబైలు పంచాయతీ లో ప్రతి శుక్రవారం వారపు సంత జరుగుతుంది.. ఈ వారపు సంత గతంలో హై స్కూల్ కి వెళ్లేదారిలో జరుగుతా ఉన్నది. కొందరి మెప్పుకోసం తలకోన మెయిన్ రోడ్ లో ఇప్పుడు ఏర్పాటు చేశారు. గత కొన్ని నెలలుగా అధికారులకి ఈ విషయం తెలియజేశారు వారపు సంత విక్రయదారులు. గతంలో లాగా హైస్కూల్ మెయిన్ రోడ్ లో వారం సంత నిర్వహించాలని వినతులు కూడా ఇచ్చారు అయినప్పటికీ అధికారులు మొద్దు నిద్ర వీడలేదు.తాను . వారపు సంతలో ట్రాఫిక్ జాఆమ్ అంతరాయం ఏర్పడి దాదాపు అరగంట సేపు ప్రజలు వ్యాపారస్తులు ఇబ్బందులు పడ్డారు. వారపు సంతను గతంలో మాదిరిగా ఎక్కడ జరుగుతా ఉన్నదో అక్కడ నిర్వహించకపోతే పంచాయితీ కార్యాలయమును ముట్టడిస్తామని వ్యాపారస్తులు,ప్రజలు తెలియచేసారు. కార్యాలయాలకు స్కూలుకు వెళ్లేవారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారపు సంతలో పడినటువంటి చెత్త తమ దుకాణాలలోకి వచ్చేస్తుందని దుకాణాదారులు కూడా వాపోతున్నారు. ఇప్పటికైనా పంచాయితీ అధికారులు ముద్దు నిద్ర వీడి చిన్న వ్యాపారస్తులను ఇబ్బంది పెట్టకుండా ఉండాలని వారు తెలియజేశారు.పంచాయతీ స్థలం ఉండి కూడా రోడ్ల పైన వ్యాపారస్తులు తమ కూరగాయలు అమ్ముకోవాలా అని పలువురు వాపోయారు. హై స్కూల్ రోడ్డులో వారపు సంత నిర్వహించుకుంటే కొంతమంది వ్యాపారస్తులు మేము రోడ్ల పైన కూరగాయలు అమ్మమని చెప్పారు.ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి,నెరబైలు డివిజన్ అధ్యక్షులు గుణశేఖర్ రెడ్డి గతం లో(6నెలలు ముందు) వారపు సంత మార్చాలని సెక్రటరీ చెప్పిన కూడా ప్రయోజనం లేదు. వ్యాపారస్తులు తమ కష్టాలు ఎవరికి చెప్పు కోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. పేరుకుపోయిన చెత్త గతంలో పంచాయతీలో పారిశుధ్య కార్మికులు వీధి వీధికి తిరిగి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ లో వేసేవారు. ఇప్పుడు పారిశుధ్య కార్మికులు కనపడలేదు వారికి జీతాలు సరిపోకనో లేదా అక్కడున్నటువంటి పంచాయతీ సిబ్బందితో మెలగలేక నిలిచిపోయారు.. చెత్తను అంతా పోలీస్ స్థలంలో డంపింగ్ చేసి నెలకు ఒకసారి తీసుకెళుతున్నారు. ఇలా పోగు చేసిన చెత్త పై దోమలు ఈగలు వాలి రోగాలు రావా అని గ్రామస్తులు చుట్టుపక్కల వారు ఆరోపణలు చేస్తున్నారు. ప్రతినిత్యం చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ లో వేయాలని చుట్టుపక్కల ప్రజలు తెలియజేశారు. ప్రతినెల జీతాలు ఇస్తే మేము ఉద్యోగాలు ఎందుకు నిలపేస్తామంటూ పారిశుద్ధ్య కార్మికులు తెలిపారు. దుకాణ దారులు సాయంత్రం చిరుతిళ్లు అమ్మే వ్యాపారులు అందరూ చెత్తను పోలీస్ స్థలంలోనే వేస్తున్నారు. చెత్తను సేకరించడానికి ఎమ్మెల్యే గారు పంపినటువంటి ట్రై సైకిళ్లు కూడా వృధాగా మూలన పడి ఉన్నాయి ఇవి గాలికి ఎండకు తడిసి తుప్పు పట్టుకుంటే వీటి స్థానంలో మరొకటి కొనుగోలు చేయాల్సి ఉంటుంది. గతంలో నెరబైలు పంచాయతీ అభివృద్ధి చెంది క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండేది. ఇప్పుడున్న అధికారులు పంచాయతీ అభివృద్ధిని గాలికి వదిలేసి సమస్యల నిలయంలోకి నెట్టివేశారు.

టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులుగా తిప్పేస్వామి,

డా.కేతన్ దేశాయ్ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులుగా తిప్పేస్వామి, డా.కేతన్ దేశాయ్ శుక్రవారం తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు.శ్రీవారి ఆలయంలో స్వామివారి సన్నిధిలో తిప్పేస్వామి చేత జెఈవో శ్రీమతి సదా భార్గవి, డా.కేతన్ దేశాయ్ చేత డెప్యూటీ ఈవో గోవిందరాజన్ ప్రమాణ స్వీకారం చేయించారు.స్వామివారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం వీరికి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు.

జగన్ రెడ్డిని సాగనంపుదాం :టిడిపి

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: రాష్ట్రంలో నాలుగున్నరేళ్లుగా అన్ని వర్గాల ప్రజలను అన్నిరకాల తిప్పలు పెడుతున్న సైకో సీఎం జగన్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో సాగనంపడమే లక్ష్యంగా యావత్ ప్రజలు, టీడీపీ శ్రేణులు ఎదురు చూస్తున్నారని టీడీపీ తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు గొల్ల నరసింహ యాదవ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తిరుపతి పార్లమెంట్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11గంటలకు గొల్ల నరసింహయాదవ్ అధ్యక్షతన జరిగిన "బాబు ష్యూరిటీభవిష్యత్తుకు గ్యారెంటీ" అనే నినాద ప్రచార కరపత్రాలను, హామీల పత్రాలను మీడియా, పత్రికల సమక్షంలో విడుదల చేసారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మాట్లాడుతూ జగన్ రెడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్ర అభివద్ధికి తిలోదకాలిచ్చి, నిర్మాణరంగాన్ని కుదేలుపరచి ప్రజల జీవన ప్రమాణాలను ఏమాత్రం పెంచక రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి ఘనుడు జగన్ అని ఎద్దేవా చేశారు. అన్నివర్గాల వారు మనుబ్రతుకులు ఎలాగడపాలనే ఆలోచనలో పడుతున్న ప్రజలందరికి మీ భవిష్యత్తుకు బాబు గ్యారింటి అని మినీ మేని ఫస్టోను విడుదల చేసి ప్రజలకు నమ్మకాన్ని కలిగించారు. ఈ కార్యక్రమంలో సూర సుధాకర్ రెడ్డి, బుల్లెట్ రమణ, దంపురి భాస్కర్ యాదవ్, ఊక విజయ్ కుమార్, కోడూరు బాలసుబ్రమణ్యం, చేజర్ల మనోహర్ ఆచారి, మునిశేఖర్ రాయల్, యశ్వంత్ రెడ్డి, కుమార్, అమ్ము, సింధుజ, సరోజమ్మ, ఆర్ పి శ్రీనివాస్, మధు, వేణుగోపాల్ నాయుడు, కొట్టి హేమంత్, రుద్రకోటి సదాశివం, ముని రామయ్య, సురేష్, మురళి, నాని, చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

మహాభారత ధర్మం నేటి సమాజానికి ఆచరణీయం

విశాలాంధ్ర - రామచంద్రాపురం : పంచమ వేదం అనబడే మహాభారతంలో వినిపించెడి ధర్మం నీతి నేటి సమాజానికి ఎంతో ఆచరణీయమని అర్చకులు హరి ఆచారులు అన్నారు. మండలంలోని ఎన్ ఆర్ కమ్మపల్లి 57వ మహాభారత ఉత్సవాలలో రెండవ రోజైన శుక్రవారం మహాభారతంలోని నీతి,ధర్మం ,కురుపాండవ జననం విద్యాభ్యాసం వంటి ఇతిహాస అంశాలను హరికథ భాగవతారిణి తిరుపతికి చెందిన జి ఎస్ కె సీతాలక్ష్మి చక్కగా ఆలపించారు. తిమ్మరాజు పల్లి గ్రామానికి చెందిన దేగల మునెయ్య కుటుంబ సభ్యులు అన్నప్రసాద కార్యక్రమానికి ఉభయ దాతలుగా వ్యవహరించా రు. ఆలయ ధర్మకర్త రమేష్ బాబు,గ్రామ పెద్దలతో కలిసి ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా పర్యవేక్షిం చారు.ఈ కార్యక్రమంలో అర్చకులు హరి ఆచారులు, అరవింద ఆచారులు, స్వర్గీయ బ్రహ్మశ్రీ వెంకటరత్నం ఆచారుల శిష్య బృందం, గ్రామ పెద్దలు గణాచార్యులు, బటాచార్యులు ,కంకణ దారులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

జన సంతకం.. జయ సంకేతం

పుంగనూరు టూ విజయవాడ దారి పొడవునా స్వాగతాంజలి

విశాలాంధ్ర-పుంగనూరు: ముందస్తు సమాచారం లేదు.. ముందుగా ప్రణాళిక వేసుకోలేదు.. ఆ దారిన సాధారణ ప్రయాణంగానే మొదలైన ఓ ప్రయాణం చివరికి జన సంబరంగా మారింది.. జన సంతకంతో ముగిసింది.. జయ సంకేతాలు దిశగా అడుగులు వేసింది.. భారత చైతన్య యువజన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ గురువారం రాత్రి పుంగనూరు నుండి బయల్దేరారు.. విజయవాడకు సుమారుగా 7 గంటల ప్రయాణం.. ఆయన రోడ్డు మార్గం ద్వారా వస్తున్నారన్న విషయం పార్టీ శ్రేణులకు, నాయకులకు, అభిమానులకు తెలిసింది.. అంతే ఇక దారులను హోరెత్తించారు.. ప్రయాణం సాగనీయలేదు.. అభిమానులు అడుగడుగునా స్వాగతం పలికారు, మహిళలు హారతులు ఇచ్చారు, రైతులు కష్టాలు చెప్పుకున్నారు, యువత ఫోటోలు దిగారు.. ఇలా రామచంద్ర యాదవ్ గారి ప్రయాణం జనం మధ్య సందడిగా సాగింది.. ప్రతీ జిల్లా బోర్డర్ లో, నియోజకవర్గాల మధ్య, రహదారిపై కూడా వాహన శ్రేణిని ఆపి, స్వాగతం పలికారు.త్వరలోనే కమిటీలు.. ఆపై దూకుడు! తనను కలిసిన అభిమానులు, శ్రేణులతో రామచంద్ర యాదవ్ మాట్లాడారు.. బీసీవై పార్టీ కమిటీల నియామక, ఉద్యోగాల సంబరం, భవిష్యత్తు ప్రణాళికలు అన్నీ వివరించారు.. ఈ నెల 2, 3 తేదీల్లో నిర్వహించనున్న "ఉద్యోగాల సంబరం" రాష్ట్ర రాజకీయ వర్గాల్లోనూ కదలిక తీసుకురాగా.., యువతలో కొత్త ఆశలు చిగురించేలా చేసిందని.. ముందుగా చెప్పినట్టు 50 వేలకు పైగా యువతకు ఉద్యోగాలు ఇస్తామన్నారు.. ఈ కార్యక్రమం ముగిసిన వెంటనే కమిటీల నియామకంపై కసరత్తు పూర్తి చేసి, జిల్లాలు, నియోజకవర్గాల వారీగా కార్యవర్గం ఏర్పాటు చేస్తామన్నారు.. పూర్తిగా కమిటీల నియామకం తర్వాత భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించి, జనంలో నిత్యం కార్యక్రమాలు ఉండేలా ప్రణాళికలు వేస్తున్నామని.. ఈ రెండు పార్టీల దోపిడీని కక్కించి, ప్రజలను స్వేచ్ఛగా ఉండనీయడమే.. సామాన్యుడి చేతిలో పగ్గాలు ఇవ్వడమే తమ లక్ష్యమన్నారు.

పోషక ఆహార భద్రతతోనే ఆరోగ్య సమాజం సాధ్యం

విశాలాంధ్ర- సత్యవేడు: పోషక ఆహార భద్రతతోనే ఆరోగ్య సమాజం సాధ్యపడుతుందని తిరుపతి జిల్లా సత్యవేడు పంచాయతీ సర్పంచ్ మంజుల రమేష్ చెప్పారు.శుక్రవారం సత్యవేడు పట్టణం దలవాయి అగ్రహారం అంగనవాడి కేంద్రంలో పౌష్టిక ఆహార వారోత్సవాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన పౌష్టిక ఆహార అవగాహన సదస్సులో సర్పంచ్ మంజుల రమేష్ మాట్లాడుతూ దేశంలో ప్రతి ముగ్గురు మహిళల్లో ఇద్దరూ రక్తహీనతతో బాధపడుతున్నట్లు ఒక అధ్యయనంలో తెలిందన్నారు. అందుకని ప్రతి ఒక్కరూ సమతుల్య ఆహారంపై అవగాహన పెంచుకోవాల్సి ఉందన్నారు. అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ ప్రోటీన్లు, సూక్ష్మ పోషకాలు లోపం వల్ల ఆహార సంబంధిత వ్యాధులతో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నట్టు చెప్పారు.ముఖ్యంగా ఐరన్, పోలిక్ యాసిడ్, జింక్, బి12 వంటి విటమిన్స్ లోపాల వల్ల రక్తహీనతకు దారితీస్తున్నట్టు ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నాగేంద్రబాబు, అంగన్వాడి టీచర్లు అనురాధ,కాంతమ్మ,సువర్ణ,శశికళ,భారతి,నిర్మల,హెల్పర్ సుగుణ, సచివాలయ మహిళా పోలీసు సుకన్య, పలువురు తల్లులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు మరింత బాగా చేపట్టండి:కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి నగరం నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు మరింత బాగా చేయాలని కమిషనర్ హరిత సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం ఉదయం నగరపాలక సంస్థ పరిధిలోని బైరాగిపట్టెడ, తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత పటిష్టంగా చేపట్టాలన్నారు. వీధుల్లో, కాలువల్లో ఎవ్వరూ చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలా కాదని ఎవరైనా రోడ్లపైన, కాలువల్లో, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే వారికి జరిమానాలు విధించాలని సిబ్బందిని ఆదేశించారు. చెత్త వాహనాలు ప్రతి రోజు ఒక నిర్దిష్ట సమయంలో ప్రతి ఇంటికి వెళ్లేలా చూడాలని అన్నారు.

టిడిపితోనే భవిష్యత్ గ్యారంటీ

విశాలాంధ్ర - తిరుపతి : ఈరోజు పదవ క్లస్టర్ లోని 43 44 డివిజన్ నందు క్లస్టర్ ఇంచార్జ్ ఆర్సి మునికృష్ణ యూనిట్ ఇంచార్జ్ లు ఊట్ల సురేంద్ర నాయుడు. ఆర్ పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భవిష్యత్ గ్యారంటీ.. ఇది బాబు గ్యారంటీ అనే కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఏ ఇంటికి వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు చంద్రబాబు మీద మాకు అసంచలమైన నమ్మకం ఉందని వారు ఏమి చెపితే అది చేసి తీరుతారని ఈ సందర్భంగా వార్డులోని మహిళలు చెప్పడం చాలా సంతోషంగా ఉందని వారు తెలియజేశారు. 2024 లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం గ్యారంటీ అని చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే మొట్టమొదటి సంతకం భవిష్యత్ గ్యారంటీ ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమంపై తొలి సంతకం చేస్తారని మహిళలకు తెలియజేస్తూ ఈ కార్యక్రమం ముందుకు సాగింది దీనిలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి వారి అభిప్రాయాలు సేకరించి వారికి చంద్రబాబు సంతకంతో కూడిన ఒక గ్యారెంటీ పత్రాన్ని ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో శంకర్. ఎన్ వి ఎం శ్రీధర్. మునిరత్నం నాయుడు. జగ్గా. వాణి. జయంతి. మైనం సురేష్. రాజా. వెంకట్ రెడ్డి. నలిని. శ్రీనివాసులు. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు గంగ నీటి సరఫరా అంతరాయం - కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి: నగరం తిరుపతి నగరమునకు నీటి సరఫరా చేయు తెలుగు గంగ నీటి పంపిణీ శనివారం మరమ్మత్తుల కోసం అంతరాయం కలుగుతుందని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు గంగ హెడ్ వాటర్ వర్క్స్ మెయింటెనెన్సు చేయుటలో భాగంగా యం.డి.పుత్తూరు పంపింగ్ స్టేషన్ నందు క్రొత్త పంప్ అమర్చు చున్నారని, గురవరాజు పల్లి దగ్గర, అనాసంపల్లి దగ్గర పంపింగ్ మెయిన్ పైపు నీరు లీకజి అరికట్టు పనిని చేపట్టుచున్నందున తిరుపతి నగర ప్రజలకు 2వ తేది శనివారం నీటి సరఫరాకు అంతరాయము కలుగునని తెలిపారు. ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా అత్యవసరమయిన వార్డులలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామన్నారు. ట్యాంకర్ కొరకు సంప్రదించవలసిన అధికారులు సంజీవ కుమార్ 9849907496 (వార్డు నెం. 4 నుండి 9 వరకు, వార్డు నెం.12, 13)దేవిక 9849983061 (వార్డు నెం.10, 11, వార్డు నెం.25 నుండి 27 వరకు, వార్డు నెం.32, 33) మహేష్ 9949095227 (వార్డు నెం.3, వార్డు నెం.14 నుండి 22వరకు), విజయ్ కుమార్ రెడ్డి 9949905556 (వార్డు నెం.1, 2, 42, 43 వార్డు నెం.45 నుండి 50 వరకు) సంప్రదించ వచ్చని కమిషనర్ హరిత తెలిపారు.

జిల్లా ఫుట్‌బాల్ టీంకు అభినందన

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంటర్ డిస్టిక్ (స్టేట్ మీట్) ఫుట్బాల్ టోర్నమెంట్ లో నాలుగో స్థానం సాధించిన తిరుపతి జిల్లా టీంను ఘనంగా అభినందించారు.స్థానిక క్యాంపస్ స్కూల్ ప్రాంగణంలో శుక్రవారం జరిగిన కార్యక్రమానికి తిరుపతి జిల్లా డిఎస్డిఓ, చీఫ్ కోర్ట్ షేక్ సయ్యద్ సాహెబ్, తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వై ప్రవీణ్ ముఖ్య అతిథులుగా వచ్చి తిరుపతి జిల్లా బాలుర జట్టుని అభినందించారు. ఈ సందర్భంగా సయ్యద్ మాట్లాడుతూ రాష్ట్ర జట్టుకి ఎంపికైన 1) కే చరణ్ 2)వెంకట ప్రభువు 3)టి కార్తీక్ 4) ఇషాన్ అలీ తదితరులు రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు ప్రకటించారు . ఈ నలుగురు అనంతపురంలో జరిగే కోచింగ్ క్యాంప్ నందు పాల్గొనవలసిందిగా తెలిపారు. అలాగే తిరుపతి జిల్లా బాలికల జట్టు మూడు నాలుగు తేదీలలో అనంతపురం జరుగు ఇంటర్ డిస్టిక్ స్టేట్ మీట్ లో పాల్గొంటారని తెలిపారు. వై. ప్రవీణ్ మాట్లాడుతూ తిరుపతి ఫుట్బాల్ బాలికల జట్టు తప్పకుండా రాష్ట్రంలో రాణిస్తుందని ఆశా బావాని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫుట్బాల్ అసోసియేషన్ సీనియర్ మెంబర్లైన చంద్రారెడ్డి, మునయ్య, శ్రీనివాసులు, కార్యదర్శి రెడ్డప్ప, పి ఈ టి షణ్ముగం ,ప్రభాకర్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

వకుళమాత అమ్మవారి సేవలో ఎమ్మెల్యే ద్వారకనాథ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం పాతకాల్వ పంచాయితీ పేరూరు బండపై ఉన్న వకుళా మాతను శుక్రవారం తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం శ్రీ వకుళమాత ఆలయం ప్రాంగణంలో నిర్వహిస్తున్న శ్రీలక్ష్మీనారాయణ యజ్ఞంలో భాగంగా శుక్రవారం మూడవరోజు జరిగిన లక్ష కుంకుమార్చన పూర్ణాహుతి కార్యక్రమంలో తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

శ్రీ పద్మావతి అమ్మవారి అభిషేక సేవలో సమాచార శాఖ మంత్రి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి అభిషేక సేవలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ, వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ కుటుంబ సమేతంగా పాల్గొని సేవించి దర్శించుకున్నారు.అనంతరం శ్రీ వకుళమాత గుడికి చేరుకుని శ్రీ లక్ష్మీనారాయణ యజ్ఞంలో భాగంగా మూడవ రోజు జరిగిన లక్ష కుంకుమార్చన పూర్ణాహుతి హోమంలో రాష్ట్ర విద్యుత్,అటవీ, పర్యావరణ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు,రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలతో కలిసి పాల్గొని,వకుళ మాతను దర్శించుకున్నారు.

వినాయక నిమజ్జనానికి సంపూర్ణ సహకారం:టీటీడీ చైర్మన్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి నగరంలో ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగే వినాయక నిమజ్జన కార్యక్రమానికి టీటీడీ సంపూర్ణ సహకారం అందిస్తుందని ఛైర్మన్ భూమన కరుణాకర రెడ్డి చెప్పారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో గరుడ సేవ జరిగే సెప్టెంబరు 22వ తేదీ వినాయక నిమజ్జనాలు జరగకుండా వినాయక నిమజ్జన కమిటీ ప్రతినిధులు, అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.తిరుపతి నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం కరుణాకర రెడ్డి నగరపాలక సంస్థ, టీటీడీ , ఇతర శాఖల అధికారులు, నిమజ్జన కమిటీతో సమావేశం జరిపారు.ఈ సందర్భంగా కరుణాకర రెడ్డి మాట్లాడుతూ, వినాయక నిమజ్జనం ప్రశాంతంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగేందుకు గత ఏడాది లాగే ఈ సారి కూడా టీటీడీ వైపు నుండి అవసరమైన ఏర్పాట్లు చేస్తామన్నారు. వినాయక సాగర్ వద్ద భక్తులందరికీ తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి కుంకుమ, కంకణాలు అందిస్తామని చెప్పారు. వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం పోలీస్, తుడ, రెవెన్యూ, ఎస్పీడీసీఎల్ ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని చైర్మన్ కరుణాకర రెడ్డి చెప్పారు. మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, ఉప మేయర్ ముద్ర నారాయణ, ఆర్డీవో కనక నరసారెడ్డి, టీటీడీ ఎస్ఈ సత్యనారాయణ, అదనపు ఎస్పీ కులశేఖర్ తో పాటు వివిధ శాఖల అధికారులు, నిమజ్జన కమిటీ ప్రతినిధులు సామంచి శ్రీనివాస్, ఆర్సీ మునికృష్ణ, మాంగాటి గోపాలరెడ్డి, గుండాల గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

జిల్లాలో 1,081 కౌలు రైతులకు రూ.81 లక్షలు లబ్ధి: జిల్లా ఇంచార్జ్ కలెక్టర్

విశాలాంధ్ర- చిత్తూరు: రాష్ట్రంలో స్వంత భూమి గల రైతు కుటుంబాలకు ఆర్థిక చేయూత అందించడంతో పాటు కౌలు రైతు కుటుంబాలకు కూడా వైయస్ఆర్ రైతు భరోసా పి ఎం కిసాన్ పథకం ద్వారా లబ్ధి చేకూర్చే కార్యక్రమాన్ని చేపట్టిందని, ఇందులో భాగంగా మొదటి విడతగా జిల్లాలో 1,081 మంది కౌలు రైతు కుటుంబాలకు రూ.81 లక్షలు లబ్ధి చేకూరిందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పి. శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి వరుసగా 5వ ఏడాది మొదటి విడతగా కౌలు రైతు కుటుంబాలకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా జమ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా నుండి వర్చువల్ విధానంలో ఇంచార్జ్ కలెక్టర్, చిత్తూరు శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రామ చంద్రా రెడ్డి, నగర మేయర్ అముద, జెడ్ పి వైస్ ఛైర్మన్ రమ్య, జెడ్పి మహిళా స్థాయి సంఘ ఛైర్మన్ భారతి, జిల్లావ్యవసాయ అధికారి మురళికృష్ణ, వ్యవసాయ సంబంధిత శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

నూతన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - సదుం : పుంగనూరు నియోజకవర్గం సదుం మండలం లో నూతన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ప్రారంభించిన రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనంతరం లబ్ధిదారులకు వ్యవసాయ సంబంధిత పనిముట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డ వీది లో చిరు వ్యాపారులు చేసుకునే వారికి సోలార్ లైట్లు పంపిణీ చేశారు. సదుం మండలం లో సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ఏర్పాటు చేయడం చాలా ఉపయోగం ఉంటుంది గతంలో పిలేరుకు వెళ్ళేవాళ్ళం, ఇప్పుడు పుంగనూరు కు వెళుతున్నాం ఇకపై ఇక్కడే కార్యాలయం అందుబాటులో ఉంటుంది. ఇప్పటికే సబ్ స్టేషన్, ఆసుపత్రి, ఫైర్ స్టేషన్ ఇలా అన్ని తెచ్చాం ముఖ్యమంత్రి జగన్ సహకారంతో ఈ అభివృద్ధి సాధ్యమైంది ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఇప్పటికే ప్రతి గ్రామంలో వాటర్ ట్యాంక్ నిర్మించాం త్వరలో ప్రతి ఇంటికి నీరు అందిస్తాం మూడు రిజర్వాయర్లు నిర్మిస్తుంటే, చంద్రబాబు సుప్రీం కోర్టు వరకు వెళ్లి నిర్మాణాలపై స్టే తెచ్చారు త్వరలో కోర్టులో పోరాడి, కోర్టు అనుమతితో ఆ మూడు రిజర్వాయర్ల పనులు ప్రారంభిస్తాం గతంలో జన్మభూమి కమిటీల లాగా వివక్షతో పథకాలు అందించలేదు పేదరికమే కొలమానంగా తీసుకుని కులం, మతం, ప్రాంతం, పార్టీ చూడకుండా పథకాలు అందిస్తున్నాం రాబోయే ఎన్నికల్లో సిఎం వైఎస్ జగన్ కు మనం మద్దతు ఇస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుంది అందరూ సిఎం జగన్ కు అండగా నిలవాలని కోరుతున్నామన్నారు.

ఎస్వీ యూనివర్సిటీ పాలకమండలి సభ్యురాలుగా జ్యోతి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం దేవళంపేట పంచాయితీ మిట్టమీద రాచపల్లి కు చెందిన వి. జ్యోతి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ పాలకమండలి సభ్యురాలిగా నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు హేమ సుందర్ రెడ్డి పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరమవుతాయని వైద్యాధికారిని జానకి రావు అన్నారు .పులిచెర్ల మండలం పాతపేట పంచాయితీ శాంతినగర్ లో శుక్రవారం డ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి వర్షాకాలంలో సోకే వ్యాధులు తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పరిసరాలలో నీటి నిల్వ లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శారద, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటరు జాబితాను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-పాకాల : పాకాల మండలంలోని దామలచెరువు, ఉప్పరపల్లి గ్రామపంచాయతీలలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి ఓటరు జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓటరు జాబితానుండి తొలగించిన ఓటర్ల వివరాలను ఉన్నతాధికారులు క్షేత్ర స్థాయిలో వెళ్లి పరిశీలించాలన్న కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు కలెక్టర్ దామలచెరువు, ఉప్పరపల్లి పంచాయతీలలో తొలగించిన ఓటర్ల వివరాలను సంబంధిత ఇళ్ల వద్దకే వెళ్లి నిశితంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భాగ్యలక్ష్మి , ఎంపీడీవో ప్రభాకర్ , సీఐ ఓబులేసు, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశలోనే సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: విద్యార్థి దశ నుంచే విద్యార్థులు సామాజిక అంశాలైన వ్యక్తిగత శుభ్రత పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కలిగి ఉండాలని హెచ్ఎం శ్రీవాణి అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వచ్ఛత పక్వాడా కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ ఆరోగ్యభారత్ నిర్వహించారు. విద్యార్థులకు నీటి పొదుపు, ప్లాస్టిక్ నిషేధం, పరిసరాల పరిశుభ్రత తదితర వాటిపై సమగ్రంగా అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర- పలమనేరు :పలమనేరు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జ్ పి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు న్యాయవాదుల అసోసియేషన్ అధ్యక్షులు కె. లక్ష్మీపతి సీనియర్ న్యాయవాది ఎల్. భాస్కర్ పలమనేరు ఎస్సై బి. సహదేవి, కళాశాల ప్రిన్సిపల్ వెంకటేష్ వైస్ ప్రిన్సిపాల్ విజయ శేఖరం కళాశాల అధ్యాపక బృందం కోర్టు సిబ్బంది. ఈ సమావేశంలో పాల్గొన్నారు. సీనియర్ న్యాయవాది కే. లక్ష్మీపతి మాట్లాడుతూ ర్యాగింగ్ అంటే అవమానించడం లేక వేధించడం లేక ఎగతాళి చేయడం వంటివి సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులను గాని లేక జూనియర్స్ సీనియర్ల పైన గాని ర్యాగింగ్ కు పాల్పడితే చట్టరీత్యా నేరమని తెలిపారు. మనదేశంలో ఈ ర్యాగింగ్ అనేది ఆంధ్ర ప్రదేశ్ రెండవ స్థానంలో ఉన్నదని తెలిపారు. అలాగే ప్రతి కళాశాల యాజమాన్యం ప్రతి ఒక్క విద్యార్థిని లేక విద్యార్థి దగ్గర ఏంటి ర్యాగింగ్ అఫ్పిడివిట్ తీసుకోవాలని కళాశాల యాజమాన్యం కు సూచించారు. అలాగే ఈ విద్యార్థి దశలో ఏదైనా ఆకతాయిలకు ఆకతాయి చేష్టలకు పాల్పడితే లేక అభియోగాలకు పాల్పడి ఎఫ్.ఐ.ఆర్ నమోదైతే ఇక లైఫ్ లో ఏ ప్రభుత్వ ఉద్యోగానికి అర్హులు కారని సూచించారు.సీనియర్ న్యాయవాది ఎల్. భాస్కర్ మాట్లాడుతూ... బాల్యవివాహాలు ప్రామిసర్ నోట్ల గురించి ఫండమెంటల్ రైట్స్ అండ్ డ్యూటీస్ గురించి వివరించారు. అలాగే ఎస్సై సహదేవి మాట్లాడుతూ సైబర్ నేరాల గురించి దిశ ఆప్ గురించి త్రిబుల్ డ్రైవింగ్ గురించి, డ్రైవింగ్ లైసెన్స్ గురించి రోడ్ యాక్సిడెంట్ గురించి క్షుణ్ణంగా వివరించారు.

అక్రమ ఇసుకను అడ్డుకున్న టిడిపి నాయకులు

విశాలాంధ్ర- పలమనేరు : పట్టణంలోని నాగ మంగళం వద్ద ఉన్న పంప్ హౌస్ వద్దకు వెళ్లిన టిడిపి నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాను అడ్డుకొని పంప్ హౌస్ వద్ద నిరసనకు తెలిపిన నాయకులు అడ్డంగా బుక్ అయిన అక్రమార్కులు పరారవుతున్న వాహనాలను పట్టుకుని అధికారులకు సమాచారం అందించారు. అధికారుల తీరుపై నిరసన తెలిపిన టిడిపి శ్రేణులుఎట్టకేలకు దిగి వచ్చిన అధికారులు అక్రమార్కులను వదిలి పెట్టి అడ్డుకున్న వారిపై ఎస్సై చిందులు వేశారు.అక్రమ రవాణాను అడ్డుకునేందుకు మీరెవరు అంటూ ప్రతిపక్ష నేతలను ప్రశ్నించిన ఎస్ఐఅధికారుల తీరుపై విస్తుపోయారు. అసహనం వ్యక్తం ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటామంటూ ఇసుక రవాణాపై మీడియా సాక్షిగా ప్రజలకు వివరణ ఇచ్చిన ప్రతిపక్ష నేతలు కుట్టి, గిరిబాబు, నాగరాజ్, సుబ్రహ్మణ్యం గౌడు, వీరప్ప, చిన్ని,జగదీష్, లోకేష్, సుధాకర్, వెంకటరమణ, నదీమ్, మురళి,తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు వస్తున్న బస్సు యాత్రను జయప్రదం చేయండి

సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్ .నాగరాజు పిలుపు

విశాలాంధ్ర-పలమనేరు :భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పలమనేరు నియోజకవర్గం ముఖ్యుల సమావేశం ఎం. సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగింది.సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్.నాగరాజు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని రక్షించండి- దేశాన్ని కాపాడండి అనే నినాదంతో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ నాయకత్వంలో ఆగస్టు 17 నుండి విశాఖపట్నంలో బయలుదేరి సెప్టెంబర్ 8న తిరుపతి జిల్లాలో ముగింపు బహిరంగ సభ జరుగుతున్న సందర్భంగా 7 వ తేదీన గురువారం సిపిఐ బస్సు యాత్ర చిత్తూరు జిల్లాలోని పుంగనూరు, పలమనేరు, చిత్తూరు మీదుగా తిరుపతి చేరుకుంటుంది అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో అధికారంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దౌర్జన్యంతో రౌడీయిజంతో అరాచక పాలనగా తయారయిందని వాపోయారు. కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి మత ఉన్మాదంతో ప్రజల మధ్య, రాష్ట్రాల మధ్య చిచ్చులు పెట్టి అధికారంలోకి రావడానికి ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వాలా ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ పార్టీ చేపడుతున్న బస్సు యాత్రను జయప్రదం చేయడానికి పార్టీ కార్యకర్తలు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు.సమావేశంలో నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి మద్దెల సుబ్రహ్మణ్యం, పట్టణ సిపిఐ కార్యదర్శి బుర్ర మంజునాథ బాబు, సీనియర్ నాయకులు చెన్నకేశవులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఏ .గుర్రప్ప, రామమూర్తి,కదిరప్పా తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : ఇన్చార్జి కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు:రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గ్రామ సచివాలయం నుంచి జిల్లా స్థాయి వరకు ఈ కార్యక్రమంలో పాల్గొనే అధికారులతో గ్రూపులను క్రియేట్ చేయాలని, దీనికి సంబంధించి షెడ్యూల్ తయారు చేయాలని ఇన్చార్జి కలెక్టర్ పి. శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో సంబంధింత అధి కారులతోసమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఇంఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లనువేగవంతం చేయాలని ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ కృషి చేయాలని ఇందులో పాల్గొన్న అధికారులతో వాట్సాప్ గ్రూపులను వెంటనే క్రియేట్ చేయాలన్నారు. మండల స్థాయిలో వార్డు లేదా సచివాలయ సిబ్బంది, హెడ్మాస్టర్, టెక్నికల్ కమిటీ పీఈటీలు ఉండేటట్లు చూడాలని చెప్పారు. అదేవిధంగా మండల స్థాయిలో ఎంపీడీఓ తహసిల్దార్,ఎంఈఓ, హెడ్మాస్టర్ పీఈటీలు ఉండాలని అన్నారు. నియోజకవర్గ స్థాయిలో తాసిల్దారులు ఎంపీడీఓలు గ్రౌండ్ ఇన్చార్జిలు ఈవోపీఆర్డీలు, ఇంజనీరింగ్ అధికారులు ఉండాలని అన్నారు. అన్ని బృందాలలోను టెక్నికల్ బృందాలు ఉండాలని ఇందులో తప్పని సరిగా ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు ఉండేటట్లు చూసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆమోదం మేరకు కమిటీల ఏర్పాటు చేయాలన్నారు. ప్రధానంగా ఆడుదాం- ఆంధ్ర కార్యక్రమంలో వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడీ, కోకో లతోపాటు 17 సంవత్సరాల నుండి పురుష మరియు స్త్రీలకు బ్యాడ్మింటన్ పోటీలు ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి జిల్లా స్థాయిలో కోర్ కమిటీ వాట్సాప్ గ్రూపు, జిల్లాస్థాయిలో పాల్గొనే అధికారులకుసంబంధించి టెలిగ్రామ్ గ్రూపు ఏర్పాటు చేయాలనన్నారుఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారీ విజయేంద్ర రావు, జిల్లా యువజన శాఖ అధికారి మురళీకృష్ణ, డి ఎస్ డి ఓ బాలాజీ, డిపిఓ లక్ష్మి, డిఆర్డిఏ పిడి తులసి, డిఎల్డిఓ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాత పింఛన్ విధానమే కావాలి: ఎస్టీయూ

విశాలాంధ్ర -చిత్తూరు:లక్షలాది ఉద్యోగుల కుటుంబాల సామాజిక భద్రతకు గొడ్డలి పెట్టులా మారిన సిపిఎస్, జిపిఎస్ తమకొద్దని పాత పింఛన్ విధానం మాత్రమే తమకు ఆమోదయోగ్యమని రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో సిపిఎస్ విధానం అమలు ప్రారంభమైన సెప్టెంబర్ ఒకటవ తేదీని చీకటి రోజుగా ఆయన అభివర్ణించారు. శుక్రవారం ఉదయం ఎస్టీయూ నాయకులు, కార్యకర్తలు చిత్తూరులోని గాంధీ విగ్రహం వద్దకు చేరుకొని, పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని నినాదాలు చేశారు. ప్లకార్డులతో తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం, గంటా మోహన్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించి తన విశ్వసనీయతను నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. క్షేత్రస్థాయిలో ఎవరికీ ఆమోదయోగ్యం కాకున్నప్పటికీ జిపిఎస్ విధానాన్ని బలవంతంగా రుద్దడానికి ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. చాలా రాష్ట్రాల్లో సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడానికి చిత్తశుద్ధితో ముందడుగు వేస్తుంటే, స్పష్టమైన హామీ ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ లో ఎందుకు వెనకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు.ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు దేవరాజుకు రెడ్డి, ఆర్థిక కార్యదర్శి మదన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ తమది స్నేహపూర్వక ప్రభుత్వమని పదేపదే చెబుతున్న ముఖ్యమంత్రి, పాత పింఛన్ అమలు విషయంలో ఆచరించి చూపాలని కోరారు. సిపిఎస్, జిపిఎస్ పేర్లతో ఉద్యోగులను మధ్య గొడవలు పెట్టాలనుకోవడం సబబు కాదన్నారు. పాత పింఛన్ విధానం మాత్రమే తమ లక్ష్యం అని స్పష్టం చేశారు.పెన్షన్ ప్రభుత్వాల బిక్ష కాదని, ఉద్యోగుల హక్కుని సుప్రీంకోర్టు సైతం పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు.కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు చంద్రన్, కమలాపతి, బాల చంద్రా రెడ్డి, కిషోర్ కుమార్, సురేష్, నరహరి, ధనరాజ్, మధు, కార్తీక్, శివ,గణపతి పాల్గొన్నారు.

భార్యను హతమార్చిన భర్త

విశాలాంధ్ర - వి. కోట: మండల పరిధిలోని కల్లుపల్లి గ్రామంలో భార్య తాహెరా బి(34) ను భర్త ఇర్ఫాన్ హతమార్చిన సంఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఎంఎం కుంట గ్రామానికి చెందిన షరీఫ్ సాబ్ కుమార్తె తో కల్లుపల్లి గ్రామానికి చెందిన నూరుల్లా సాబ్ కుమారుడు ఇర్ఫాన్ కు వివాహమైన ముగ్గురు పిల్లలు ఉన్నారు. వారిలో కుమార్తె నమీనా (14) మదరసాలో విద్యనభ్యసిస్తుండగా ఇద్దరు కొడుకులు జావిద్ (8), జవ్వాద్(7) లతో ఇర్ఫాన్ దంపతులు కల్లుపల్లి లో కాపురం ఉంటున్నారు. కాగా శుక్రవారం మధ్యాహ్నం నమాజు సమయంలో మసీదు కు వెళుతున్న కుమారులతో మసీదు లో పంచమని మృతురాలు తాహెరా బి చెక్కెర కూడా ఇచ్చిపంపినట్లు స్థానికులు తెలిపారు. కొడుకులు నమాజుకు వెళ్లి పోగా అదే సమయంలో ఇంట్లో ఇంట్లో తాహెరా బి, భర్త ఇర్ఫాన్లు మాత్రమే ఉన్న సమయంలో ఏం జరిగిందో, ఎలా జరిగిందో ఏమో భార్య తాహెరా బిని హతమార్చిన భర్త ఇర్ఫాన్ గడియ పెట్టుకొని ఇంట్లోనే ఉండిపోయాడని నమాజు అనంతరం ఇంటికెళ్లిన కొడుకు తలుపు తట్టడంతో తలుపు తీసిన తండ్రి బయటకు వచ్చి ఇప్పుడె వస్తానని చెప్పి వెళ్లి పోయాడని ఇంట్లోకి వెళ్ళిన కొడుకు తల్లి మరణించినట్లు గుర్తించి బయటికొచ్చి చెప్పడంతో గ్రామస్తుల ద్వారా విషయం పోలీసులకు తెలిసింది. దీంతో సంఘటనా స్థలానికి చేరుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా హత్య ఎలా జరిగింది. ఎందుకు జరిగింది అనే విషయాన్ని పోలీసులు దర్యాప్తు లో తేలాల్సి ఉంది.

వ్యవసాయ పనిముట్లు పంపిణి



విశాలాంధ్ర -సదుం : సదుంమండల పరిధిలోని చెరుకువారిపల్లె ప్రాజెక్ట్, కంభంవారిపల్లె మైక్రో వాటర్ షెడ్ స్కీంలో శుక్రవారం రైతులకు వ్యవసాయ పనిముట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులు పని ముట్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సదుం ఎంపీపీ ఎల్లప్ప, సర్పంచ్ రెడ్డిదీప మహేష్, వాటర్ షెడ్ చైర్మన్ దుర్గారెడ్డి, సదుం జేసీఎస్ కన్వీనర్ ప్రకాష్ రెడ్డి, వైసీపీ నాయకులు రామకొండ రెడ్డి, అన్నా రెడ్డి, వాటర్ షెడ్ పి. ఓ శోభా రాణి, జే. ఈ వెంకటముని మరియు సిబ్బంది పాల్గొన్నారు.

కల్లూరు లో వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం కల్లూరు లో శుక్రవారం ఒకరు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ రవి ప్రకాష్ రెడ్డి తెలిపారు. పులిచెర్ల మండలం పులిచెర్ల పంచాయతీ మొరవా హరిజనవాడకు చెందిన రాజు (47) కల్లూరులో కాపురం ఉంటూ మేస్త్రి పనిచేస్తున్నాడు. మందుకు బానిసైన రాజు మందు మానేయాలని భార్య కవిత చెప్పేది అయితే రోజు రాజు మద్యం సేవించడంతో గురువారం సాయంకాలం భార్య భర్తలు గొడవపడి భార్య కవిత పుట్టింటికి వెళ్ళిపోయింది. దీంతో ఇంట్లో రాజు ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

జూదరులు అరెస్ట్

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- పులిచెర్ల మండలం కల్లూరు బీసీ కాలనీ సమీపంలో శుక్రవారం సాయంకాలం జూదం ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ 6030 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రవి ప్రకాష్ రెడ్డి తెలిపారు.

నేడు వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లో ని సోమల బస్ స్టాండ్ కూడలి లో ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద ఉదయం 10 గం. లకు మాజీ ముఖ్యమంత్రి ,దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి 13 వ వర్ధంతి ని పురస్కరించుకుని ఘనంగా వేడుకలు నిర్వహించాలని అధిష్టానం ఆదేశాలు, ఈ క్రమంలో మండలం లోని ప్రజా ప్రతినిధులు అభిమానులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని మండల వైకాపా అధ్యక్షుడు గంగాధర రాయల్ ఓ ప్రకటన లో తెలిపారు.

అప్సర్ కుటుంబానికి ఆర్థిక సహాయం పంపిణీ

జీడి నెల్లూరు ఇన్చార్జి డాక్టర్ థామస్

విశాలాంధ్ర-కార్వేటినగరం : కార్వేటి నగరం మండలం కార్వేటి నగరం ముస్లిం కాలనీకి చెందిన అప్సర్ అనే యువకుడు ఇటీవల స్కూటర్ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలయ్యారు. కాలుకి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న జీడీ నెల్లూరు ఇన్చార్జ్ డాక్టర్ థామస్ నౌ షాద్ కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు . తెలుగుదేశం ప్రభుత్వం రాగానే అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఆయనతోపాటు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, జీడి నెల్లూరు ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండయ్య, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి టీగాల రమేష్, మురళి కుప్పయ్య కరుణాకరన్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన అధ్యాపకులకు సన్మానం

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని అన్నెమ్మ గారి పల్లి కు పాఠశాల లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు కు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ క్రమంలో శుక్రవారం నాడు గ్రామ సర్పంచ్ వెంకట రమణ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు కలసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం. ఈ. ఓ.శ్రీరాములు ,ఎంఈ. ఓ. 2 శివరత్నమ్మ, కమిటీ చైర్మన్ ,ఎంఆర్సి,విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమావేశాన్ని జయప్రదం చేయండి

పి. బి.బాలసుబ్రమణ్యం ఏపి సిఓఈ జిల్లా చైర్మన్

విశాలాంధ్ర-పలమనేరు:రాష్ట్రంలోని ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై భవిష్యత్తు కార్యచరణ ప్రణాళికను రూపొందించడంలో భాగంగా ఈ నెల3వ తేదీ ఆదివారం విజయవాడలోని రెవిన్యూ భవన్ లో నిర్వహించే సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ చిత్తూరు జిల్లా చైర్మన్ పి.బి.బాలసుబ్రహ్మణ్యం కోరారు. శుక్రవారం జిల్లాలో వివిధ శాఖలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కాంటాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుమన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సమావేశానికి ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ శ్రీ బొప్పరాజు వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలోరాష్ట్ర జేఏసీ డిప్యూటీ సెక్రటరీ పద్మజ రెడ్డి, జిల్లా లో వివిధ శాఖల ఔట్సోర్సింగ్ ప్రతినిధులు కిరణ్ కుమార్,రమణయ్య, ధనుంజయులు, కనకరాజులు, ఓం ప్రకాశ్ రెడ్డి,జ్యోతీశ్వ ర్, రాజేష్, ముఖేష్, హేమలత, సంతోష్, వినోద్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మదర్ థెరిసా కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేట్ డే

విశాలాంధ్ర - గంగవరం: మండలంలోని మదర్ థెరిసా కళాశాలలో గురువారం గ్రాడ్యుయేట్డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండ్ రవీంద్ర బాబు మాట్లాడుతూ కళాశాలలో ఎంసీఏ చదివిన విద్యార్థులు వివిధ కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగాలు సంపాదించారని ఎన్నో ఉన్నంత శిఖరాలు చేరుకోవాలని అన్నారు. అకాడమిక్ అడ్వైసర్ రాజేంద్ర రెడ్డి మాట్లాడుతూ మదర్ థెరిసా విద్యాసంస్థల్లో చదువుకున్న విద్యార్థుల నైతికతతో పాటు విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థులు దేశంలోని వివిధ కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగాలు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సునీల్ అధ్యాపకులు పాల్గొన్నారు.

ఒకటో వార్డులో కొత్త పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని ఒక వార్డు పరిధిలో గతంలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వార్డు పర్యటన చేసినప్పుడు తమకు పెన్షన్లు మంజూరు చేయాలని వార్డుకు చెందిన జుబేదా రాజమ్మ మునిరత్న వేడుకోవడంతో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాలతో ఈ ముగ్గురికి కొత్తగా పింఛన్ మంజూరయ్యింది. ఈ పింఛన్లు శుక్రవారం రోజున వార్డు కౌన్సిలర్ జేఎన్సి నర్సింహులు వారుకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ వార్డు పరిధిలో నూతనంగా మూడు పింఛన్లు మంజూరు కావడానికి సహకరించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి వార్డు తరఫున ధన్యవాదాలు తెలిపారు. వార్డు ప్రజల అభివృద్ధి సంక్షేమ కోసం ఎప్పటికప్పుడు స్పందిస్తూ నిధులు సమకూర్చు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న మన ప్రభుత్వానికి ప్రజలంతా అండగా ఉండాలని కోరారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వరదయ్యపాలెం పంచాయతీ సచివాలయం-1 ఆవరణ లో ప్రతినెలా మొదటి శుక్రవారం నాడు నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని స్వచ్ఛ రూరల్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మిషన్ ఫర్ విజన్ సౌజన్యంతో నిర్వహించారు.సొసైటీ అధ్యక్షుడు మావుదూరి మోహన్ రావు, క్యాంపు కోఆర్డినేటర్ వెంకట ముని ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో పరీక్షలు నిర్వహించి, శంకర నేత్రాలయానందు ఆపరేషన్ కు 12 మందిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి జ్యోతి, ఇన్చార్జి ఈవోపిఆర్డి బసిరెడ్డి, సిసిఆర్ జెఎస్ గుత్తి త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధుని ఆలయ హుండీ లెక్కింపు

ఆదాయం 1,20,08,327 రూపాయలు

విశాలాంధ్ర-ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నందు హుండీ లెక్కింపు ద్వారా 18 రోజులుగాను 1,20,08,327 రూపాయలు అలాగే బంగారం 11 గ్రాములు, వెండి ఒక కిలోల 030 గ్రాములు, గోసంరక్షణ హుండీ ద్వారా 8,8 77 రూపాయలు, ఫారిన్ కరెన్సీ యూఎస్ఏ డాలర్ 687, సింగపూర్ డాలర్స్ 110, మలేషియా రింగ్ ఇట్స్ 22, యు.ఎ.ఈ.దిరమ్స్ 30, సౌదీ రియల్స్ 5,501, కెనడా డాలర్స్ 10, ఆస్ట్రేలియా డాలర్స్ 50 ఆదాయం వచ్చినట్లు దేవస్థానం ఈవో ఏ వెంకటేశు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఏసి ఏకాంబరం, ఏఈఓలు ఎస్ వి కృష్ణారెడ్డి, రవీంద్రబాబు , విద్యాసాగర్ రెడ్డి, హరి మాధవరెడ్డి, పర్యవేక్షకులు రవి, స్వామి, కోదండపాణి, యూనియన్ బ్యాంకు కాణిపాకం శాఖ, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం నందవనం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం వైద్య అధికారి యల్లయ్య విద్యార్థినిలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలు సంపూర్ణ ఆరోగ్యం కోసం ఆకుకూరలు చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలని అన్నారు హిమోబియా, హెచ్ బి పరీక్షలు చేసి ఆరోగ్య జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తులసి రామ్ ఎన్ఎస్ఎస్ పిఓ అశోక్ కుమార్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తడిసి ముద్దయిన గంగాపురం

విశాలాంధ్ర-గంగవరం: మండలంలోని గంగాపురం గ్రామం శుక్రవారం కురిసిన వానకు తడిసి ముద్దాయింది. ఇక్కడ కనీస సౌకర్యం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. తమను పట్టించు కొనేవారు లేరని కాలనీ వాసులు వా పోతున్నారు. శుక్రవారం కురిసిన కొద్దిపాటు వర్షానికి ఇళ్లలో నీరు చేరి ఉన్న సరుకులు తద్దిసి నష్ట పోతున్నామనన్నారు. కాలనీలో మరుగు నీటి కాలువలు లేకపోవడమం తో వర్షపు నీరు ఇళ్ల లోకి వస్తున్నాయని అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ పట్టించు కోలేదని వాపోతున్నారు. ఎన్నో సార్లు అధికారులకు కనీస సౌఖర్యాలు కల్పించాలని కోరినా ప్రయోజనం లేదని గ్రామస్తులు అంటున్నారు. ఎప్పటికైనా అధికారులు గ్రామాన్ని పర్యవేక్షణ చేసి సౌఖర్యలు కల్పించాలని కోరున్నారు.

సబ్సిడీతో ఉలవ విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర - పులిచెర్ల-కల్లూరు: ప్రభుత్వం సబ్సిడీతో అందజేస్తున్న విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ రాశీ ప్రసాద్ అన్నారు. పులిచెర్ల మండలం గడ్డం వారి పల్లె రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం ఉలవలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ వర్షాభావంతో వేరుశనగ విత్తని రైతుల కోసం ప్రభుత్వం 80శాతం రాయితీతో ఉలవలు పంపిణీ పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమరావతి, ఏవో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి అశోక్, అగ్రికల్చర్ అసిస్టెంట్ లు, సచివాలయ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

ఓటర్ జాబితాను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన కలెక్టర్, కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి : భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 6వ తేదీ నుండి 31వ తేదీ వరకు ఓటర్ల జాబితాలో జరిగిన తొలగింపులను క్షేత్ర స్థాయిలో వెరిఫై చేయాలని ఇచ్చిన సూచనల మేరకు నేడు తిరుపతి నియోజకవర్గం లోని పలు పోలింగ్ బూత్ ల పరిధిలో నేటి వరకు తొలగించబడిన ఓటర్ జాబితాను క్షేత్ర స్థాయిలో ర్యాండమ్ గా జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ కె వెంకట రమణారెడ్డి తిరుపతి ఈఆర్ఓ హరితతో కలిసి తనిఖీ చేసారు. శుక్రవారం ఉదయం తిరుపతి నియోజక వర్గంలో మారుతీ నగర్ రాయల్ నగర్ లోని 251, 252, 253, బైరాగి పట్టెడ 148 తదితర పోలింగ్ బూత్ ల పరిధిలోని గృహాలను జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా సందర్శించి ఓటర్ జాబితా నుండి తొలగించబడిన వారి వివరాలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి తనిఖీ చేశారు. డబుల్ ఎంట్రీ అయిన, చనిపోయిన, మరొక ప్రాంతానికి తరలిపోయిన, వలస పోయిన తదితర కారణాల వలన తొలగించబడిన ఓటర్ల జాబితాను క్షేత్ర స్థాయిలో ర్యాండమ్‌గా కలెక్టర్ పరిశీలించి మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఏఈఆర్ఓ లు సంబంధిత బిఎల్ఓలు అందరూ పని చేయాల్సి ఉంటుందని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అర్బన్ వెంకట రమణ, ఎలక్షన్ డి.టి జీవన్, సూపర్వైజర్లు బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్ర విరుద్ధమైన నిర్మాణాలు ఆపండి: టిడిపి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రముఖ శైవ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీ జ్ఞానప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో ఇటీవల కాలంలో జరుగుతున్న నిర్మాణాలలో రాతి శిలలను ఉపయోగించాల్సిన స్థానంలో రసాయనాలు మరియు బూడిద మిశ్రమంతో తయారు చేసిన సిమెంట్ రాళ్ళు వినియోగిస్తూ చేపట్టిన శాస్త్ర విరుద్ధమైన నిర్మాణాలు ఆపాలని తెలుగుదేశం శ్రీకాళహస్తి నియోజకవర్గ నాయకులు విజ్ఞప్తి చేశారు.శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం లోని ఇంజినీరింగ్ శాఖ పర్యవేక్షణలో జరుగుతున్న పనులపై పత్రికలలో వచ్చిన ఆరోపణలకు సంబంధించిన వాస్తవాలను తెలుసుకోవడానికి శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ఈరోజు మధ్యాహ్నం ఆలయం వద్దకు వెళ్ళి పరిశీలించారు.పురాతన దేవాలయాలను మరమ్మత్తులు చేయించి జీర్ణోద్ధరణ చేసి దేవతామూర్తులకు శాస్త్ర యుక్తంగా పూజాదికాలు నిర్వహించుకోవడానికి వైష్ణవ దేవాలయాలు అయితే వైఖానస ఆగమ శాస్త్రం ప్రకారం, శైవాలయాలకు శైవాగమ శాస్త్రం ప్రకారం నడుచుకుంటాయని తెలుగుదేశం పార్టీ తెలిపారు.శైవాగమ శాస్త్రం ప్రకారం నిర్మాణాలు, పూజాదికాలు మరియు ఇతర దైవ సంబంధిత క్రతువులు నిర్వహించాల్సిన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం వారు విరుద్ధమైన పోకడలతో ఇంజినీరింగ్ అధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్న నిర్మాణాలకు సిమెంట్ రాళ్ళు వినియోగిస్తుండటం శివ భక్తుల మనోభావాలను, విశ్వాసాలను తీవ్రంగా గాయపరుస్తున్నదని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.నేడు వార్తాపత్రికలు ప్రచురించిన విధంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానమునకు చెందిన దక్షిణ ముఖద్వారం వద్ద గల చాముండేశ్వరి దేవి ఆలయంలో జరుగుతున్న గోడ నిర్మాణంలో సిమెంట్ రాళ్ళు వినియోగించడానికి కారకులైన వారిపై శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకోవడమే కాక, శాస్త్ర విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణాలను వెంటనే ఆపాలని దేవాదాయ ధర్మాదాయ శాఖను తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.పురాతన ఆచార వ్యవహారాలను, సంస్కృతి సాంప్రదాయాలను రక్షిస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల అన్ని దేవాలయాలలో ఆగమ శాస్త్రం యొక్క ఔన్నత్యాన్ని కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకోవడమే కాక, భవిష్యత్తులో ఇటువంటి శాస్త్ర విరుద్ధమైన పనులు చేపట్టకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలుగుదేశం పార్టీ నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి, శ్రీకాళహస్తి పట్టణ ప్రధాన కార్యదర్శి మరియు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు కాసరం రమేష్, కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, బిసి విభాగం శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు పోలూరు శ్రీనివాసులు రెడ్డి, తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి మరియు బిసి వెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తొట్టంబేడు మండల బిసి నాయకుడు చింతగింజల సునీల్, తెలుగు యువత శ్రీకాళహస్తి నియోజకవర్గ నాయకుడు యశ్వంత్, బీమాల భాస్కర్, చిల్లకూరు మణి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య-ఎల్ 1 ప్రయోగం విజయవంతం కావాలని పూజలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో శనివారం ప్రయోగించనున్న ఆదిత్య-ఎల్1 ఉపగ్రహ ప్రయోగం విజయవంతం కావాలని కోరుతూ శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో శుక్రవారం ఇస్రో శాస్త్రవేత్తలు డాక్టర్ మోహన్, డాక్టర్ పాత్ర యశోద, ఎమ్మెస్ గుప్తా ప్రత్యేక పూజలు చేశారు. అంతకు మునుపు ఆలయ అధికారులు వీరికి దక్షిణ గోపురం వద్ద సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాగా 1,500కిలోల బరువు ఉన్న ఆదిత్య-ఎల్1 సూర్యుడిపై అధ్యయనం చేయడానికి శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటరు (షార్) నుంచి పీఎస్ఎల్ వీ-సీ57 రాకెట్ ద్వారా రోదసిలోకి పంపుతారు. ఈ ప్రయోగం విజమయవంతం కావాలని ఇస్రో శాస్త్రవేత్తలు శ్రీకాళహస్తీశ్వరస్వామిని వేడుకున్నారు.

కొత్త పింఛన్‌ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర -నారాయణవనం : మండల కేంద్రంలోని నారాయణవనం మ్యాజిక్ పంచాయతీలో నూతనముగా మంజూరైన 125 పించన్‌లను సత్యవేడు శాసనసభ్యులు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మండల పరిషత్ కార్యాలయ ఆవరణ నందు పించన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలు కష్టాన్ని గుర్తించి వారికి కావలసిన అన్ని సదుపాయాలను చేస్తున్నారని తెలిపారు. అనంతరం మిగిలిన 200 మందికి రెండు మూడు తేదీలలో వెరిఫికేషన్ చేసి కొత్తగా ఫించన్లు మంజూరు చేయబడునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫైనాన్సు కమిటీ సభ్యులు మరియు జడ్పీటీసీ కోనేటి సుమన్ కుమార్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పి. దివాకర్. మండల ప్రజా పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో గుణశేఖర్. మాజీ ఎంపీపీ పి. సుదర్శన్ రెడ్డి, మండల కన్వీనర్ సొరకాయలు.ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ లు, గ్రామ వార్డు సచివాలయ కన్వీనర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది మరియు నూతనముగా మంజూరైన పించన్ దారులు హాజరైనారు.

108 అంబులెన్స్ ఉద్యోగులకు ఇచ్చిన హామీని నెరవేర్చండి

విశాలాంధ్ర - నాయుడుపేట : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 108 అంబులెన్స్ ఉద్యోగులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ,వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు, వైస్సార్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సిఈఓ హరేంద్రప్రసాద్‌లను కలసిన 108 ఉద్యోగుల ప్రతినిధులు వినతి పత్రాలు అందజేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 108 ఉద్యోగుల ప్రతినిధులతో జరిపిన సమావేశంలో ఇచ్చిన హామీ పై 108 అంబులెన్సు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బల్లి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో 108 అంబులెన్సులలో పని చేస్తున్న ఇఎంటి, పైలట్‌లను వైద్య ఆరోగ్య శాఖ కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తిస్తూ సర్వీస్ వేయిటేజ్ కల్పిస్తూ జివో విడుదల చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ఎన్ మహేష్ పాల్గొన్నారు.

విద్యార్థులే కార్మికులు -వార్డెన్‌ని సస్పెండ్ చేయాలి

గాఢ నిద్రలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండలం కేంద్రంలో ఎస్సి బాలుర వసతి గృహంలో శుక్రవారం విద్యార్థులు కార్మికులుగా అవతారం ఎత్తారు, దీనిపై ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తి రవి ఆగ్రహం చెందారు. విద్యార్థుల చేత బియ్యం మాపిస్తున్న అధికారులు పట్టించుకోని సంక్షేమ శాఖ అధికారులు,విద్యార్థులు చదువుకోవడానికి వస్తే కూలీ కన్నా దారుణంగా పని చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వార్డెన్ అందుబాటు లేకపోవడం పాఠశాల జరుగుతున్న సమయంలో బియ్యం బస్తాలు మోయించడం ఏమిటని ప్రశ్నించారు. ఈ హాస్టల్లో మెనూ సక్రమంగా పెట్టలేనటువంటి పరిస్థితుల్లో వార్డెన్ ఉన్నారు. అనేకసార్లు చెప్పినా కూడా ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వలన ఎస్సీ విద్యార్థులను హీనంగా చూస్తున్న వ్యవహారం ఉన్నదన్నారు . ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి హాస్టల్లో పరిశీలించి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో హాస్టల్ విద్యార్థుల సమస్యల జిల్లావ్యాప్తంగా పోరాటం చేస్తారని హెచ్చరించారు వెంటనే వార్డెన్ మీద చర్యలు తీసుకోవాలన్నారు.

నూతన వధూవరులకు ఎమ్మెల్యే చెవిరెడ్డి పెళ్ళి కానుక

విశాలాంధ్ర - రామచంద్రాపురం : మండలంకు చెందిన నూతన వధూవరులు ప్రభుత్వ విప్ చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఈ కానుకను వైస్ ఎంపిపి కవిత భాస్కర్ యాదవ్, డివిజనల్ అధ్యక్షుడు ముచ్చేలి భాస్కర్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి నాయకులు యన్ యస్ కోటి యాదవ్‌లు చేతులు మీదుగా అందజేసారు. చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా వివాహ బంధంతో ఒక్కటై నూతన వధూవరులను తమ కుటుంబ సభ్యుల్లా భావించి తన స్వంత నిధులతో పెళ్ళి కానుక ను అందించడం ఆనవాయితీ వస్తుంది.నియోజకవర్గంలో జరుగుతున్న పెళ్లిళ్లకు తన సొంత నిధులతో పెళ్లి కానుకను అందిస్తున్నారు. అందులో భాగంగా సొరకాయలపాళ్యం పంచాయతీ పూజావారిపల్లెకు చెందిన వధూవరులు పి యామిని దేవి వై తేజ వధూవరులకు ఈ నెల 3వ తేదీన వివాహం జరుగనుంది . ఈ సందర్భంగా పెళ్లి కానుకలు వధూవరులకు పట్టు వస్త్రాలు బంగారు తాళి బొట్టు, వెండి మెట్టెలు,స్వీట్స్ శుభాకాంక్షలు తెలుపుతూ గ్రీటింగ్ కార్డ్ ను అందజేశారు. వధూవరుల తల్లిదండ్రులు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధి పనులన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం : ఆర్డీఓ

విశాలాంధ్ర - గూడూరు : ప్రభుత్వం నుండి వచ్చిన నిధులతో గూడూరు పట్టణంలో 100 అభివృద్ధి పనులు గత నెల రోజుల్లో ప్రారంభమై వేగవంతంగా జరుగుతున్నాయని నాణ్యతలో ఎక్కడా రాజీ లేకుండా నిర్మాణాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని గూడూరు ఆర్డీఓ కిరణ్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలో పలు వార్డుల్లో జరుగుతున్న సిమెంట్ రోడ్డు, కాలువల నిర్మాణ పనులను ఆర్డీఓ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యతలో ఎక్కడా రాజీ లేకుండా చూడాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం తర్వాత ప్రభుత్వం ఒక్కొక్క సచివాలయానికి 20 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఈ నిధులతో గత నెల రోజుల్లో పలు వార్డుల్లో 100 పనులు ప్రారంభించామని ఇప్పటికే పలు అభివృద్ధి పనులు పూర్తయ్యాయని తెలిపారు. 32 వర్కులు పెండింగ్లో ఉన్నాయన్నారు. వాటిని కూడా త్వరలో ప్రారంభించి పూర్తి చేస్తామని వెల్లడించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలకు జీతాలు పెంచి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి: ఏఐటియుసి

విశాలాంధ్ర -నగరి : పని భారం తగ్గించి వేతనాలతో కూడిన సెలవులను ప్రకటించాలని కోరుతూఎ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, ఆశల సమస్యల పరిష్కారించి ఆశలను ప్రభుత్వఉద్యోగులుగా గుర్తించాలని 26000 వేల రూపాయలు కనిసవేతనం అమలుచేయాలని ,పని భారం తగించి,వేతనంతో కూడిన సెలవులను ప్రకటించాలన్నారు. అశా వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలిసి ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులతో కలసి వినతి పత్రం అందజేశారు,ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ ఆశాలతో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కనీస వేతనలు ఇవ్వకుండా గత 18 సంవత్సరాలుగా ఆశావర్కర్ల దగ్గర వెట్టి చాకిరీ చేయించు కుంటున్నారన్నారు. అ వాళ్లకి ఇచ్చే జీతాలు టిఏ డిఏలకు సరిపోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను ఆశలకు వర్తింప చేయాలి ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్ లో సక్రమంగా పనిచేయడం లేవు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అశా కార్యకర్తలకు జీతాలు పెంచి పని భారం తగ్గించి ఉద్యోగ భద్రత కల్పించాలని సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. అశల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆశలకు ప్రభుత్వ ఉద్యోగలతో సమానంగా సెలవులు ఇవ్వాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య.అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రేమ ఆశ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు గీతా,చందా మరి ,రూపా పాల్గొన్నారు.

ఎస్వీయూ పాలకమండలి సభ్యులుగా మొహిద్దిన్ భాషా

విశాలాంధ్ర-పాకాల : తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యులుగా పాకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మొహిద్దిన్ భాషా నియమితులయ్యారు. ఎస్వీ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కోటాలో మొహిద్దిన్ భాషా ను పాలకమండలి సభ్యులుగా రాష్ట్ర ప్రభుత్వం నియమించినట్లు ఆయన తెలిపారు. పాలకమండలి సభ్యులుగా నియమితులైన ఆయనను శుక్రవారం కళాశాల అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సురేంద్ర అధ్యాపకులు రమేష్ కుమార్ ,ఈశ్వర బాబు, సురేష్ బాబు, రవి, వినోద్, రమణమ్మ, చిట్టి కళావతి, మాసలామణి, మోహన్ భేహేరా, విష్ణు ప్రియ, లక్ష్మీ ప్రసన్న ,మాధవి తదితరులు పాల్గొన్నారు.

నేడు వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

విశాలాంధ్ర-నారాయణవనం: మండల కేంద్రంలోని నారాయణవనం మేజర్ పంచాయతీలో దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నారాయణవనం బైపాస్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ముఖ్య అతిథిగా పాల్గొని గజమాలవేసి నివాళులు అర్పించనున్నారు. అనంతరం పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు అల్పాహారం అందించనున్నట్లు మండల కన్వీనర్ సొరకాయలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మరియు జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు, కోనేటి సుమన్ కుమార్, ఎంపీపీ పి. దివాకరరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, పి. సుదర్శన్ రెడ్డి,ఆర్.డి. ఏకాంబరం పాల్గొననున్నారు. నారాయణవనం మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, డీసీసీబీ డైరెక్టర్, కో - ఆప్షన్ మెంబెర్, ఎంపీటీసీలు, సర్పంచులు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు అందరూ ఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని కొరారు.

జనసేన ఆధ్వర్యంలో వృద్ధులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : పవన్ కల్యాణ్ జన్మదిన వారోత్సవాలలో భాగంగా శుక్రవారం గూడూరు పట్టణంలోని హాస్పిటల్ రోడ్డులో జనసేన పార్టీ ఆధ్వర్యంలో థియేటర్ కార్మికులు, నిరుపేదలు, వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. అలాగే నిరాశ్రయులకు భోజనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిరంజీవి యువత గూడూరు నియోజకవర్గ అధ్యక్షులు సయ్యద్ నయీమ్ మాట్లాడుతూ జనసేనాని పవన్ కల్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరిం చుకుని వారం రోజులపాటు విస్తృతంగా సేవా కార్యక్రమాలను నిర్వహించామన్నారు. గూడూరు నుండి చిల్లకూరు మీదుగా పాదయాత్ర కసుమూరు మస్తాన్ వలి బాబా దర్గా వరకు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్రకు జన సైనికులు, చిరంజీవి యువత, పవన్ కల్యాణ్ యువత, మెగా అభిమానులు వందలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఆయా కార్యక్రమాలలో గూడూరు శివ, గోపి, ఆటో శివ, హసన్, నాగరాజు పాల్గొన్నారు.

శ్రీ కోటమ్మ తల్లికి లక్ష కుంకుమార్చన పూజ

విశాలాంధ్ర-కోట : శ్రావణమాసం మూడో శుక్రవారంను పురస్కరించుకుని కోట పట్టణంలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ కోటమ్మతల్లి ఆలయంలో అమ్మవారికి శుక్రవారం శ్రీలలితా సహస్రనామం, లక్ష కుంకుమార్చన పూజకార్యక్రమాలు ఎంతో వేడుకగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహానికి పూలఅలంకరణ చేసి ఉభయదాతలు,ఆలయ ధర్మకర్త నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి,లక్ష్మి కవితమ్మ దంపతులు చేతులు మీదుగా వేద పండితులు కొండాపురం సుధాకర్ స్వామి అర్చక బృందం వేద మంత్రాలతో కుంకుమార్చన కార్యక్రమాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడీ సాయి అక్షయసేవా సమితి అధ్యక్షులు అల్లం రమణయ్య,ఆవుల సుబ్బయ,గిరిధర్ రెడ్డి, వెంపులూరు బాబురావు, మంగాపురం రమేష్ బాబు, సాయి,పెళ్లూరు కోటేశ్వర రెడ్డి, వాకా విజయ భాస్కర్ రెడ్డి, దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, గాది భాస్కర్,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తూర్పు కనుపూరులో పాశం సునీల్ కుమార్

విశాలాంధ్ర-చిల్లకూరు : తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రూపొందించి, ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్నిర్మాణం, అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రజలకోసం భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమం విజయవంతం కావాలని గూడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పాశం సునీల్ కుమార్ , మండల పార్టీ అధ్యక్షులు ఉచ్చూరు వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో తూర్పు కనుపూరు ముత్యాలమ్మ దేవస్థానం లో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మోమిడి గ్రామంలో తమ ప్రచారం ప్రారంభించారు. పాశం మాట్లాడుతూ ప్రతి విషయం ప్రజలకు అర్థం అయ్యే విదంగా వివరిస్తూ ముందుకు పోతామన్నారు. గత ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నాయకత్వం లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటికీ కనిపిస్తున్నాయని, ఈ ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలు గా చేసింది శూన్యం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సన్నారెడ్డి వెంకట రమణారెడ్డి, బిల్లు చెంచు రామయ్య, రాష్ట్ర నాయకులు గుండాల లీలావతి, పూడిపర్తి ప్రవీణ్ రెడ్డి, నేలటూరు చిరంజీవి, మేగనూరు వెంకట క్రిష్ణయ్య, మూగ శంకరయ్య, అన్నం మునిశేఖర్ గౌడ్, మేకల కుమార్, చిట్టేటి శ్రీనివాసులు, మైనారిటీ నాయకులు జాకీర్, నేలటూరు సుప్రజ, క్రిష్టారెడ్డి మరియు పచ్చా వెంకటేశ్వర్లు నాయుడు పాల్గొన్నారు.

మిట్టగాంధీపురం శ్రీ మాతమ్మకు సారె సమర్పించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం మంగళం సమీపంలోని మిట్టగాంధీపురంలో కొలువుదీరిన శ్రీ మాతమ్మకు తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సారె సమర్పించారు. శుక్రవారం సారె తో విచ్చేసిన మోహిత్ రెడ్డికి నిర్వహకులు, స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం. పలికారు. సారె తలపై పెట్టుకొని మోహిత్ రెడ్డి ఊరేగింపుగా శ్రీ మాతమ్మ ఆలయానికి చేరుకున్నారు. మోహిత్ రెడ్డి వెంట స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో నిర్వాహకులకు సారె అందజేశారు. ప్రత్యేక పూజల అనంతరం మోహిత్ రెడ్డికి తీర్థ ప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ప్రజలను చల్లగా చూడాలంటూ శ్రీ మాతమ్మను ప్రార్థించినట్లు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు, గ్రామ దేవతల ఉత్సవాల నిర్వహణకు పల్లె ప్రజలు నాందిగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ మంగళం డివిజన్ అధ్యక్షులు నారాయణ రెడ్డి, తిరుమల నగర్ ఇంఛార్జి శివశంకర్ రాజు, మంగళం ఇంఛార్జి హరికృష్ణ, రాంబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించడమే కేంద్ర సహకార బ్యాంకు లక్ష్యం

విశాలాంధ్ర-సత్యవేడు:ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే కేంద్ర సహకార బ్యాంకు లక్ష్యమని సత్యవేడు కేంద్ర సహకార బ్యాంక్ మేనేజర్ తేజస్వి అన్నారు.శుక్రవారం బ్యాంకు ప్రాంగణంలో నాబార్డ్ సౌజన్యంతో చిత్తూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత,డిజిటల్ లావాదేవులపై ఖాతాదాలకు అవగాహన సదస్సు జరిగింది.ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ తేజస్వి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలకు అతి తక్కువ వడ్డీతో బ్యాంకు రుణాలను మంజూరు చేస్తున్నట్టు గుర్తు చేశారు.అయితే బ్యాంకు ఇస్తున్న రుణాలను సక్రమంగా తిరిగి చెల్లించాలన్నారు. బ్యాంకులో పొదుపు చేసుకుంటే అవసరాలకు ఉపయోగపడుతుందని ఆమె చెప్పారు.తమ బ్యాంకులో లాకర్ సౌకర్యం కూడా ఖాతాదారులకు అందుబాటులో ఉన్నట్టు ఆమె స్పష్టం చేశారు.తదనంతరం ఆర్థిక అక్షరాస్యత,డిజిటల్ లావాదేవీలపై సత్య కృష్ణ బృందం కళాజాత నిర్వహించారు.బ్యాంకుల్లో ఆర్థిక లావాదేవీలు,డిజిటల్ విధానం తదితర అంశాలపై కళాజాత బృందం ప్రదర్శన చేశారు.ఈ అవగాహన సదస్సులో అసిస్టెంట్ బ్యాంక్ మేనేజర్ బాలసుబ్రమణ్యం, బ్యాంకు సూపర్వైజర్ శరత్ కుమార్,క్యాషియర్ హిమబిందు,పలువురు ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఈవో ధర్మారెడ్డి ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర- తిరుమల : టీటీడీ బోర్డు ఎక్స్-అఫిషియో సభ్యులు గా టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డి శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. శ్రీవారి ఆలయంలోని బంగారు వాకిలి చెంత జేఈవో సదాభార్గవి వీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈవో శ్రీవారిని దర్శించుకున్న అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం జేఈవో శ్రీవారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవోలు లోకనాథం, గోవిందరాజన్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలను జాగ్రత్తగా పార్కింగ్ చేసుకోవాలి

పలు దొంగతనాలకు పాల్పడ్డ నిందితులఅరెస్ట్ 25000 నగదు నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి పరిసరాలలో పలు దొంగతనాలకు పాల్పడ్డ ముద్దాయి బాగాల ప్రభుదత్ చంద్రగిరి పోలీసులు గురువారం సాయంత్రం అరెస్టు చేసి అతని నుండి 25వేల రూపాయలు నగదు నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం. శుక్రవారం సీఐ రాజశేఖర్ విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. గురువారం సాయంత్రం తొండవాడ వద్ద వాహనాలను తలఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా మోటార్ బైక్ కి పై వస్తున్న తిరుపతి పూలతోటకు చెందిన బి.సురేష్ కుమారుడు బాగాల ప్రభుదత్ ను అదుపులోకి తీసుకొని విచారించామన్నారు. విచారణలో ప్రభుదత్ చంద్రగిరిలో ఒకే రోజు మూడు మోటార్ సైకిల్ ను దొంగతనం చేశాడని అలాగే నగిరిలో ఓ మోటార్ సైకిల్ ను దొంగతనం చేసినట్లు తెలపడంతో అతని నుండి నాలుగు మోటర్ సైకిల్‌లను చంద్రగిరిలో దొంగతనానికి పాల్పడ్డ 25 వేల రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బయట పార్కింగ్ చేసిన వాహనాలను అతిచాకచక్యంగా తాళం తీసి తీసుకెళ్లే వాడన్నారు. ముద్దాయి బాగాల ప్రభుదత్ ను కోర్టులో హాజర పరచునున్నట్లు తెలిపారు. వాహనదారులు తమ వాహనాలను బయట పార్కింగ్ చేయకూడదని హితవు పలికారు. ఈ సమావేశంలో ఎస్సైలు హిమబిందు,రవీంద్రనాయక్,ఏఎస్ఐ సుధాకర్,హెడ్ కానిస్టేబుల్ బాలకృష్ణ,ఎల్లప్ప,పిసిలు దివాకర్, వెంకట రమణ,రెడ్డెప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రికి గంగజాతర ఆహ్వానం

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: నగరి నియోజకవర్గం నగరి పట్టణంలో సెప్టెంబరు 12,13వ తేదీల్లో గంగజాతర నిర్వహించనున్న నేపధ్యంలో గంగ జాతర నిర్వాహకులు మంత్రి ఆర్కేరోజాను సాంప్రదాయ బద్ధంగా ఆహ్వానించారు. గురువారం మంత్రి నివాసానికి విచ్చేసిన వారు మంత్రికి ఫలపుష్పాలను అందించడంతో పాటు గంగమ్మ అమ్మవారి పేరుతో తొలిసారిగా సిద్ధం చేసిన కండువాను ప్రప్రథమంగా మంత్రికి వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జాతర నిర్వాహకులు మాట్లాడుతూ సెప్టెంబర్ 5వ తేదీన జాతర చాటింపు, 12, 13వ తేదీల్లో గంగజాతర నిర్వహిస్తున్నామన్నారు. గ్రామ దేవత దేశమ్మ దేవాలయాన్ని రూ.1.20 కోట్ల ఖర్చుతో పునర్నిర్మిస్తున్నందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పీజీ నీలమేఘం, జాతరకమిటీ సభ్యులు చిరంజీవిరెడ్డి, జ్యోతిరెడ్డి, సుబ్రమణ్యం, దేశమ్మ ఆలయ కమిటీ సభ్యులు, కౌన్సిలర్లు దయానిధి, గోపాల్‌రెడ్డి, ఇంద్రారెడ్డి, ఎల్లప్పరెడ్డి, నాయకులు మణిగండ, బాలాజి, శ్రీనివాసులు, బాలాజీ, శ్రీనివాసులు, షణ్ముగం,వాసు, శంకర్, షణ్ముగం, రాజేష్,మహేష్,ఎల్.కె.రామన్ ,రవి,సూరి, విక్కీ, తిరుమల, జనార్ధన్ రెడ్డి జగన్ పాల్గొన్నారు.

వాయులింగేశ్వరుని సేవలో రష్యా భక్తులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో వెలసిన వాయు లింగేశ్వర స్వామిని శుక్రవారం రష్యా కు చెందిన 20మంది భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-తొట్టంబేడు: శ్రీకాళ హస్తి, తొట్టంబేడు మండలాల పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్ వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీడీపీవో శాంతిదుర్గ తెలిపారు. ఈ మేరకు ఆమె శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి ఈ ఏడాది జూలై 1నాటికి 21 సంవత్సరాలు నిండి 35ఏళ్ల లోపు గల వారు దరఖాస్తుకు అర్హులని ఆమె పేర్కొన్నారు. ఈ నెల 11వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని శాంతిదుర్గ కోరారు. శ్రీకాళహస్తిలో రెండు అంగన్ వాడీ, ఒకటి మినీ అంగన్ వాడీ, ఎనిమిది సహాయకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆమె తెలిపారు. అర్హులై ఆసక్తి గల వారు ఈ అవకాశం వినియోగించుకోవాలని శాంతిదుర్గ కోరారు.

18న నవసంది వినాయకులకు ముక్కంటి సారె

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ఈ నెల 18వ తేదీ శ్రీకాళహస్తి పట్టణం మాడవీధుల్లో కొలువై ఉన్న నవసంధి వినాయకులకు శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆధ్వర్యంలో సారె సమర్పించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నవసంధి వినాయకులకు ప్రతియేటా ముక్కంటి ఆలయం తరపున సారె సమర్పించడం ఆనవాయితీ అని... అందులో భాగంగా ఈ ఏడాది కూడా సారె సమర్పిస్తామని ఈవో కేవీ సాగర్ బాబు తెలిపారు. భక్తులు ఈ వేడుకలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరుకున్నారు.

ప్రజలపై ధరల భారం తగ్గించండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రజలపై ధరల భారం తగ్గించాలని సీపీఎం నేతలు డిమాండు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోపుతున్న భారాలకు వ్యతిరేకంగా గురువారం సీపీఎం నాయకులు శ్రీకాళహస్తి పట్టణంలోని 9వ వార్డు సచివాలయం వద్ద నిరసన తెలిపారు. మోదీ, జగన్ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ బాధ్యుడు గంధం మణి మాట్లాడుతూ మోదీ తొమ్మిదేళ్ల పాలనలో కార్పోరేట్ల జపం చేయడం తప్ప పేద ప్రజలకు చేసిన మేలు శూన్యమన్నారు. నిత్యావసర ధరలు విపరీతంగా పెంచేశారన్నారు. జగన్ నాలుగేళ్ల పాలనలో 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి సామాన్యులకు షాక్ ల మీద షాక్ లు ఇస్తున్నాడంటూ ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు ఓట్లేసే క్రమంలో ప్రజలు ఆలోచించాలని... కమ్యూనిస్టులను రాజకీయ ప్రత్యామ్నాయంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెనగడం గురవయ్య, కుమార్, రాజా, వెలివేంద్రం పాల్గొన్నారు.